సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :83 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, శనివారం 11-04-2026

## కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన జీవన్ రెడ్డి



- కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తా...
- తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో ఒక కీలకమైన మార్పు చోటుచేసుకుంది.
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు.
- ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనాన్ని సృష్టించింది.

రైతుల కోసం నిరంతర పోరాటం..

తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో ఒక కీలకమైన మార్పు చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి - మిగతా 2 లో


# తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు

- రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారన్న హరీశ్ రావు
- ముఖ్యమంత్రి చెప్పింది తప్పని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చెప్పలేదని ప్రశ్న
- ఆయన పొంగులేటి కాదని, పొంగు'లూటీ' అని ఎద్దేవా



తమ మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని తమ అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుమతులు లేకుండానే నడుపుతున్నారని రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. పొంగులేటికి చెందిన ఈ కంపెనీలో అవినీతి జరిగిందని సీఎం చెప్పడం, అధికారులు నోటీసులు ఇవ్వడం తప్పా లేక తన కంపెనీపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు. నాలుగు శాఖలకు చెందిన అధికారులు ఈ కంపెనీకి మూడుసార్లు నోటీసులు ఇచ్చారని తెలిపారు. తన కంపెనీ విషయంలో ముఖ్యమంత్రి తప్పు చెప్పారని సభలోనే పొంగులేటి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆయన పొంగులేటి కాదని, పొంగు'లూటీ' అని ఎద్దేవా చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారం గురించి మాట్లాడుతూ, రెండున్నరేళ్లుగా ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. అది ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తోందని నిలదీశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్ల పైకి మాత్రమే వెళుతుందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు మళ్లీ గెలుస్తా అనేది పగటి కల.! . సీఎం రేవంత్‌పై హరీష్ రావు ఖతర్నాక్ పంచ్‌లు.. ఏమన్నారంటే..? కాంగ్రెస్ ప్రభుత్వపాలన ప్రజలకు తెలిసిపోయిందని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు చేస్తున్న పనులకు పొంతన ఉండనది సెటైర్లు వేశారు. నువ్వు మళ్లీ గెలుస్తా అనేది పగటి కల.! . సీఎం రేవంత్‌పై హరీష్ రావు ఖతర్నాక్ పంచ్‌లు.. ఏమన్నారంటే..? తెలంగాణలో ప్రస్తుతం - మిగతా 2 లో

## పాక్ వల్లే లెబనాన్‌పై అయోమయం!



- ఇరాన్‌కు ఒకలా, అమెరికాకు మరోలా ఒప్పంద అంశాలు
- ఈ దాడి కారణంగా వందలాది మంది మరణించారు
- దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ బీరుట్‌తోపాటు ఇతర కీలక నగరాలపై బాంబుల వర్షం కురిపింది
- కేవలం 24 గంటలు గడిచేసరికే కాల్పుల విరమణ ఒప్పందం

పాకిస్థాన్‌కు విజయోత్సవ రోజు. ఎందుకంటే అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడం ద్వారా ఎన్నో ఏండ్ల - మిగతా 2 లో

## 2021 సీన్ మళ్లీ రిపీట్ మమత ఓటమి ఖాయం

- త్వరలో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు
- ఈ క్రమంలో పశ్చిమ మేధినీపుర్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- భవానీపుర్‌లో బంగాల్ సీఎం మమతా బెనర్జీ ఓడిపోతారని జోస్యం



ఐదేళ్ల క్రితం నందిగ్రామ్‌లో వచ్చిన ఫలితమే ఈసారి భవానీపుర్‌లోనూ పునరావృతమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అలాగే త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అదే సీన్ రిపీట్ అవుతుందన్నారు. 2021లో నందిగ్రామ్‌లో బంగాల్ సీఎం మమతా బెనర్జీపై బీజేపీ నేత సువేందు అధికారి సాధించిన విజయాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. బంగాల్ యువతకు టీఎంసీ ప్రభుత్వం చేసిన ద్రోహం వందేళ్లయినా సరే ఆ పార్టీ కడిగేసుకోలేదన్నారు. బంగాల్‌లోని పశ్చిమ మేధినీపుర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. "బంగాల్‌లో త్వరలో జరగబోయే అసెంబ్లీ - మిగతా 2 లో

## కాల్పుల విరమణ.. పాకిస్థాన్ ప్రధాని పోస్టు వెనుక ట్రంప్ ఉన్నారా?



- రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించాలని షెహబాజ్ షరీఫ్ పోస్టు
- ట్రంప్ అంగీకరించినట్లు వార్తలు
- ట్రంప్ సందేశాన్ని రూపొందించగా దానిని పాక్ ప్రధాని పోస్టు చేశారని మీడియాలో కథనాలు

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఇస్లామాబాద్ వేదికగా ఎల్లుండి ఇరాన్, అమెరికా దేశాల ప్రతినిధులు చర్చలు ప్రారంభించనున్నారు. - మిగతా 2 లో

## 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు



- పిల్లలను సోషల్ మీడియాకు దూరం చేసేందుకు చట్టం
- సోషల్ మీడియా దుష్ప్రభావాలపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు
- సోషల్ మీడియాలో విద్వేష వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలని హెచ్చరిక
- చట్ట రూపకల్పనపై మెటా, యూట్యూబ్ వంటి సంస్థలతో మంత్రుల బృందం భేటీ

పిల్లలను సోషల్ మీడియా దుష్ప్రభావాల నుంచి కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## చేయాల్సింది పాదయాత్ర కాదు



- ఆత్మవిమర్శన యాత్ర: జగన్ పై షర్మిల ఫైర్
- వైఎస్సార్ పాదయాత్రకు నేటితో 23 ఏళ్లు
- జగన్‌పై షర్మిల తీవ్ర విమర్శలు
- బీజేపీ కేసులకు భయపడి వైఎస్సార్ లౌకికవాదానికి జగన్ తూట్లు పొడిచారని ఆరోపణ
- దళితులు, మైనారిటీలపై దాడులు జరుగుతున్నా జగన్ మౌనంగా ఉన్నారని ఫైర్
- పాదయాత్ర కాదు, ముందు ఆత్మవిమర్శ యాత్ర చేయాలని జగన్‌కు హితవు

శత్రువులు మాపై విజయం సాధించలేరు: ఇరాన్ అణు ఇంధన సంస్థ అధిపతి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, - మిగతా 2 లో

## 'మావిగన్' అన్నాడు ఇంకా నయం 'వాటికన్' అనలేదు

జగన్ పై చంద్రబాబు సెటైర్

- జగన్ 'మావిగన్' ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు ఎద్దేవా
- వాటికన్‌ను రాజధానిగా సూచించనందుకు సంతోషమంటూ వ్యంగ్యం
- అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని అని పునరుద్ఘాటన
- వైసీపీ ఒక సైకో పార్టీ అని చంద్రబాబు తీవ్ర విమర్శలు
- విధ్వంసం సృష్టించే శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపు
- జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళుతుండటంపై ధర్మపురి అర్వింద్ స్పందన



వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సెటైర్ వేశారు. ఏపీ రాజధానిగా జగన్ 'మావిగన్' (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) కారిడార్‌ను ప్రతిపాదించడంపై ఎద్దేవా చేసిన చంద్రబాబు, "రాజధానిగా వాటికన్‌ను సూచించనందుకు సంతోషం" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా ఉంటుందని - మిగతా 2 లో

# కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన జీవన్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి** – బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనాన్ని సృష్టించింది. పార్టీ అధినేత కేసీఆర్ సూచనల మేరకు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సహచర నాయకులతో కలిసి జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి, ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఉమ్మడి రాజకీయ భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, కేసీఆర్, జీవన్ రెడ్డిల మధ్య ఉన్న బంధం ఈనాటిది కాదని, అది దశాబ్దాల నాటి స్నేహమని గుర్తు చేశారు. 2014 ఎన్నికలకు ముందే కేసీఆర్ ఆయనను ఆహ్వానించినప్పటికీ, విలువలతో కూడిన రాజకీయం చేసే జీవన్ రెడ్డి అప్పట్లో కాంగ్రెస్‌తోనే కొనసాగారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, జూన్ 2, 2014న ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన కేసీఆర్ తొలిసారి జగిత్యాలకు వెళ్లినప్పుడు, జీవన్ రెడ్డి కోరిన వెంటనే బోర్నపల్లి బ్రిడ్జి నిర్మాణానికి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి అనుమతి మంజూరు చేశారని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

**రైతుల కోసం నిరంతర పోరాటం..**

జీవన్ రెడ్డి నియోజకవర్గ సమస్యల పట్ల ఎంత చిత్తశుద్ధితో ఉంటారో వివరిస్తూ కేటీఆర్ పలు ఉదాహరణలు చెప్పారు. ముఖ్యంగా మూతపడిన షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం జీవన్ రెడ్డి చేసిన పోరాటాన్ని కేసీఆర్ ఎప్పుడూ గౌరవించేవారని తెలిపారు. అందుకే ఆ ఫ్యాక్టరీని మహారాష్ట్ర తరహాలో కో–ఆపరేటివ్ సొసైటీ పద్ధతిలో నడిపించేందుకు గతంలోనే ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జగిత్యాల స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం కూడా జీవన్ రెడ్డి చేరికను మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని, ఆయన రాకతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

**రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం కేవలం "కాలం నెట్టుకొచ్చే" ప్రభుత్వంలా మారిందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా రైతుల విషయంలో ఈ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని, ఇప్పటికే మూడు సార్లు రైతుబంధు నిధులను ఎగ్గొట్టి సుమారు 70 లక్షల మంది రైతులకు భారీగా బకాయి పడిందని మండిపడ్డారు. బాసర పర్యటనలో ముఖ్యమంత్రి వాడిన భాష ఏమాత్రం గౌరవప్రదంగా లేదని, పార్టీ కోసం ప్రాణాలర్పించే జీవన్ రెడ్డి వంటి నిఖార్సైన నేతలను కాంగ్రెస్ అవమానిస్తోందని తీవ్రంగా దుయ్యబట్టారు. అనంతరం జీవన్ రెడ్డి తన మనోగతాన్ని పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం తనను ఎంతో భావోద్వేగానికి గురి చేసిందని, అయితే గత 20 మాసాలుగా పార్టీలో ఎదుర్కొంటున్న అవమానాలను భరించలేకే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ప్రభుత్వాలను చూశానని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం అభివృద్ధిని వదిలేసి తిరోగమన దిశలో పయనిస్తోందని విమర్శించారు. తన నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను వ్యక్తిగతంగా కలిసి తన అధికారిక నిర్ణయాన్ని ప్రకటిస్తానని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన వంటి సీనియర్ నేతకు పార్టీలో సముచిత స్థానం, గౌరవం ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ పరిణామం రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

# చేయాల్సింది పాదయాత్ర కాదు...

**మొదటిపేజీ తరువాయి** – తన సోదరుడు జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చారిత్రాత్మక పాదయాత్ర చేపట్టి నేటికి 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, జగన్ విధానాలను, వైఎస్సార్ ఆశయాలను పోలుస్తూ షర్మిల సూటి ప్రశ్నలతో విరుచుకుపడ్డారు. తండ్రి పేరును పార్టీలో పెట్టుకుని, ఆయన ఆశయాలకు పూర్తిగా వ్యతిరేకంగా జగన్ పనిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "ఇవాళ ఏప్రిల్ 9! సరిగ్గా 23 సంవత్సరాల క్రితం మన తండ్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు, అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర అనే మహాయజ్ఞం మొదలుపెట్టారు. పేదల బాగు కోసం, బడుగుల మంచి కోసం, సకల జనుల సంక్షేమ మహాయాగానికి నాడు ఆయన శ్రీకారం చుట్టారు. ఆయన ఈ పాదయాత్ర ఒక కాంగ్రెస్ సైనికునిగా, నాయకునిగా, పీసీసీ అధ్యక్షునిగా ప్రారంభించారు. ఆ తర్వాత అయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. మరి అటువంటి తండ్రికి కుమారునిగా, పార్టీ పేరులో ఆయన పేరును పొందుపర్చి మీరు నేడు చేస్తున్నది ఏమిటి? ఆజన్మాంతం పేదలు, దళితులు, మైనారిటీలు, మహిళలు, రైతులు, ఎస్టీలు, వీరి కోసం తపించి, తన పాలనలో వీరికోసం ఎన్నో పథకాలను రచించిన ఆయన ఎక్కడ, నేడు ఫాసిస్టు శక్తులకు తలవంచి వాళ్ళ క్యాపిటలిస్టు పోకడలకు దాసోహం అయిన మీరెక్కడ? లౌకికవాదాన్ని తన ఊపిరిలో నింపుకుని, అన్ని వర్గాలవారిని సమానంగా ఆదరించి, ప్రజల ఐక్యత కోసం పాటుపడింది వైఎస్సార్, మరి అయన తనయునిగా మీరు నేడు చేస్తున్నది ఏమిటి? మతోన్మాద బీజేపీ దగ్గర కేసులకు, రాజకీయ భవిత కోసం భయపడి మోకరిల్లడం. ఇది ఎంత వరకు ధర్మం? బీజేపీ ప్రతి చర్యలో దళిత, మైనారిటీ వ్యతిరేక పోకడలు ఉన్నాయ్. వక్ఫ్ చట్టం అయితేనేమి, దళిత క్రిస్టియన్ రిజర్వేషన్లు ఐతేనేమి, ఎఫ్ సీఆర్ఏ చట్టం అయితేనేమి, బుల్ డోజర్ రాజకీయాలితేనేమి. వీటన్నిటికి గల్లీలో మౌనం వహించి, ఢిల్లీలో బేషరతు మద్దత్తు ప్రకటించిన మీరా ఆయనకు నివాళి అర్పించేది ఇవాళ? ఆయనబతికుంటే ఇవి హర్షించేవారా? ఇది ఆయన ఆదర్శాలకు, అభిమతాలు పూర్తి వ్యతిరేకం కదా? ఇక మీ ఐదేళ్ల పాలనలో సభ్యసమాజం సిగ్గుపడేలా దళితుల మీద, మహిళల మీద జరిగిన దాడులు, చివరికి మైనార్టీల మీద కూడా జరిగిన అక్రమాలు, ఇవన్నీ రాజశేఖర రెడ్డిగారి ఆత్మ క్షోభించే పనులు కాదంటారా? అణువణువునా రాజశేఖర రెడ్డిగారి పాలనకు, ఆలోచనలకూ భిన్న ధ్రువంగా ఉంటూ మీరు ఇవాళ అయన పాదయాత్రను తల్చుకుని నివాళులు అర్పించడం హాస్యాస్పదంగా ఉంది. మొన్న ప్రకటించినట్టు మీరు చేయాల్సింది పాదయాత్ర కాదు, ఆత్మవిమర్శన యాత్ర" అంటూ షర్మిల పేర్కొన్నారు.

# తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు

**మొదటిపేజీ తరువాయి** – కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ పర్యటన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బాసరలో పలు డెవలప్ మెంట్ పనులకు శ్రీకారం చుట్టారు. అంతే కాకుండా ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పై నిప్పులు చెరిగారు. రాబోయేది మరల కాంగ్రెస్ ప్రభుత్వమే అంటూ జోస్యం చెప్పారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు హరీష్ రావు స్ట్రాండ్ కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు చేసే పనులకు పొంతన ఉండదన్నారు. నిన్న తనను ఎంత మంది తిట్టిన అరెస్ట్ చేయట్లేదని అన్నారు. ఈ రోజు తాము రైతులకు సంఘీభావంగా వెళ్తామంటే కట్టడి చేశాదని, ఎక్కడికక్కడ అరెస్ట్ లు చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అసత్యపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాడన్నారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారింలోకి రావడం అనేది పగటి కల అని ఇది అస్సలు జరగదన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదని, సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందని హరీష్ రావు ఏకీపారేశారు. పరిగి రైతులకు సంఘీభావం తెలిపిందేకు రెడీ అయిన బీఆర్ఎస్ నేతల్ని పోలీసులు ఎక్కడి కక్కడ అరెస్ట్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదని అన్నారు. గత రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రశ్నిస్తే కేసులు పెడుతుందని, మాట్లాడితే అరెస్ట్ లు చేస్తున్నారన్నారు. పరిగి, లగిచెర్ల రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే అరెస్టు చేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత తెలంగాణలో రామరాజ్యం లాంటి కేసీఆర్ రాజ్యం వస్తుందని అన్నారు.ఇది గడిల పాలన అని, రాక్షసుల పాలన అని ఏకీపారేశారు. ఆరు గ్యారంటీల పేరిట ప్రజల్ని మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ రామరాజ్యమని రాముడు ఎవరో, రాక్షసుల పాలన ఎవరితో ప్రజలకు తెలుసని మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# పాక్ వల్లే లెబనాన్‌పై అయోమయం!

**మొదటిపేజీ తరువాయి** – తర్వాత అతిపెద్ద దౌత్య విజయాన్ని పాక్ సాధించింది. అయితే ఆ ఆనందం పాక్‌కు ఎంతోసేపు నిలవలేదు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడి జరపడంతో కాల్పుల విరమణ ఒప్పందం ఆదిలోనే నీరుగారిపోయింది. ఇరాన్ మిత్రదేశమైన లెబనాన్‌పై జరిగిన ఈ దాడి కారణంగా వందలాది మంది మరణించారు. ఇప్పుడు గందరగోళమంతా కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ భాగమా కాదా అన్నదే. ఉభయ పక్షాలకు ఒప్పందాన్ని వివరించే బాధ్యత వహించిన పాకిస్థాన్ ఇప్పుడు ఈ దుమారానికి కేంద్రబిందువుగా మారింది. మార్చి 2 నుంచి ఇజ్రాయెల్ దాడులను ఎదుర్కొంటున్న లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందంలో ఎన్నడూ భాగం కాదని అమెరికా, ఇజ్రాయెల్ చెబుతున్నాయి. అయితే ఇరాన్ మాత్రం బుధవారం అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ గురించి పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ ప్రకటన చేస్తూ లెబనాన్‌తోసహా అంతటా ఇది వర్తిస్తుందని స్పష్టంగా ప్రకటించారని వాదిస్తున్నది. ఇరాన్, అమెరికా తమ మిత్రదేశాలతో కలిసి లెబనాన్, ఇతర ప్రాంతాలతో సహా అన్ని చోట్ల తక్షణమే కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది అని షరీఫ్ బుధవారం ట్వీట్ చేశారు. నిమిషాల వ్యవధిలోనే దీన్ని ఇజ్రాయెల్ స్వాగతిస్తూ అయితే లెబనాన్ ఇందులో భాగం కాదని స్పష్టం చేసింది. అంతేగాక గంటల్లోనే లెబనాన్‌పై భీకరం దాడులు చేసింది.

**భిన్న వాదనలు**

ప్రధాని షరీఫ్ ప్రకటనను సమర్థించిన అమెరికాకు ఇరాన్ రాయబారి రిజ్వాన్ సయీద్ షేక్ సీఎన్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాల్పుల విరమణ చట్రంలో లెబనాన్‌ను చేర్చడం జరిగిందని నొక్కిచెప్పారు. రెండు పక్షాల మధ్య కుదిరిన ఒప్పందంపై షరీఫ్ చేసిన ప్రకటన అత్యంత ప్రామాణికమైనదిగా ఆయన పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో కాల్పుల విరమణలు చారిత్రాత్మకంగా జఠిలంగా ఉంటాయని కూడా ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమేనన్న పాకిస్థాన్ వాదనను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తిరస్కరించారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే లెబనాన్‌పై ఇజ్రాయెల్ భారీ దాడులు జరిపింది. ఇరాన్ అనుబంధ ఉగ్రవాద సంస్థ హెజ్బొల్లా ఇజ్రాయెల్‌పై దాడి చేయడంతో లెబనాన్ ఈ యుద్ధంలో చిక్కుకుంది. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ బీరుట్‌తోపాటు ఇతర కీలక నగరాలపై బాంబుల వర్షం కురిపించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా, ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తున్నాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మ ద్ మఘేర్ ఘలీబర్ ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులకు ప్రతీకారంగా కాల్పుల విరమణ తర్వాత కొద్దిసేపు తెరచిన హొర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది.

**పాక్ చెడగొట్టిందా?**

కాల్పుల విరమణ ఒప్పందాన్ని అర్థం చేసుకుని దాన్ని ఇరుపక్షాలకు తెలియచేయడం పాకిస్థాన్ బాధ్యత. పాక్ దాన్ని చెడగొట్టినట్లు కనపడుతున్నది. ఇరాన్ నుంచి అందుకున్న దానికి భిన్నమైన ప్రతిని పాక్ అమెరికాకు అందచేసి ఉండవచ్చని ఇరాన్ మీడియా తెలిపింది. అదే విధంగా అమెరికా నుంచి అందుకున్న దానికి భిన్నమైన ప్రతిని ఇరాన్‌కు పాక్ అందచేసి ఉండవచ్చని మిడిల్ ఈస్ట్ పత్రిక తెలిపింది. అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ కూడా పాక్ పేరును నేరుగా ప్రస్తావించకుండా అదే విధంగా సూచించినట్లు కనిపించింది. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా ఉందని ఇరాన్ సంధానకర్తలను నమ్మించారని తెలిపారు. ఈ పరిణామాలు మధ్యవర్తిగా పాక్ పోషిస్తున్న పాత్రపై సందేహాలను పెంచాయి. కాల్పుల విరమణ ఒప్పందంలోని నిబంధనలను పాక్ సరిగ్గా తెలియచేయలేదని నిపుణులు ఆరోపించారు. కేవలం 24 గంటలు గడిచేసరికే కాల్పుల విరమణ ఒప్పందం సంక్లిష్టంగా మారింది. లెబనాన్ విషయంలో ఒప్పందం కుదిరిందని పాక్ చెబుతున్న దానికి, అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న వాదనకు మధ్య వ్యత్యాసం పాక్ మధ్యవర్తిత్వ ప్రక్రియలోని లోపాలను బయటపెట్టింది.

# కాల్పుల విరమణ.. పాకిస్థాన్ పధాని పోస్టు వెనుక ట్రంప్ ఉన్నారా?

**మొదటిపేజీ తరువాయి** – యుద్ధానికి ముగింపు పలకడానికి చర్చలు అవసరమని, ఇందుకు రెండు వారాల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాలని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కోరుతూ పోస్టు పెట్టారు. అయితే ఈ పోస్టు పలు అనుమానాలకు తావిస్తోంది. పాకిస్థాన్ ప్రధాని చేసిన పోస్టు నామమాత్రమేనని, అంతా ట్రంప్‌కు తెలిసే జరుగుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇరాన్‌కు రెండు వారాల గడువు ఇవ్వాలని పాక్ ప్రధాని కోరగా, అందుకు ట్రంప్ అంగీకరించి కాల్పుల విరమణకు ఓకే చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. కానీ పాకిస్థాన్ ప్రధాని ఈ పోస్టు చేయకముందే అమెరికాకు ఈ విషయం తెలుసని, ట్రంప్ కనుసన్నుల్లోనే ఇది జరిగిందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. షెహబాజ్ షరీఫ్ పోస్టు చేయడానికి ముందు, ఆ సందేశాన్ని తెరవెనుక వైట్ హౌస్ రివ్యూ చేసిందని అంటున్నారు. కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ ప్రధాని షేర్ చేసిన పోస్టులో పైన "డ్రాఫ్ట్–ఎక్స్‌లో పాకిస్థాన్ ప్రధాని సందేశం" అని తొలుత కనిపించింది. కానీ ఆ తర్వాత ఆ సందేశాన్ని ఎడిట్ చేసి పైనున్న లైన్‌ను తొలగించారు. దీంతో అది కాపీ పేస్ట్ పొరపాటని, ట్రంపే ఆ సందేశాన్ని రూపొందించారనే ఊహాగానాలు వచ్చాయి. అయితే వైట్ హౌస్ దానిని తోసిపుచ్చింది. తుది ఒప్పందం వరకు ఇరాన్‌లోనే బలగాలు ఉల్లంఘనలు జరిగితే భారీ దాడులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక కాల్పుల విరమణపై తుది ఒప్పందం కుదిరి అది పూర్తిగా అమలు జరిగే వరకు ఇరాన్ లోపల, చుట్టూ అమెరికా సైనిక బలగాల మోహరింపు కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. పశ్చిమాసియాలో కాల్పుల విరమణ పరిస్థితులు సంక్లిష్టంగా ఉన్న నేపథ్యంలో ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ భావిస్తున్నట్లు ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. ఇప్పటికే గణనీయంగా బలహీనపడిన శత్రువును ఎదుర్కొనడానికి, నాశనం చేయడానికి అవసరమైన అదనపు మందుగుండు సామగ్రి, ఆయుధాలు, అన్ని అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది ఒప్పందం కుదిరి, పూర్తిగా అమలయ్యే వరకు ఇరాన్‌లోపల, దాని పరిసర ప్రాంతాలలోనే ఉంటాయి అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ తెలిపారు. అవగాహన ఉల్లంఘన తీవ్ర సైనిక ప్రతిస్పందనకు దారితీయగలదని ఆయన హెచ్చరించారు. అమెరికా కీలక లక్ష్యాలను పునరుద్ఘాటిస్తూ ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదని, హొర్ముజ్ జలసంధి తెరిచి, సురక్షితంగా ఉండాలని ఆయన తెలిపారు.

# 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం...

**మొదటిపేజీ తరువాయి** – కీలక నిర్ణయం తీసుకుంది. 13 ఏళ్లలోపు చిన్నారులను సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉంచేందుకు వీలుగా ఒక ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలో మంత్రుల బృందం, ఉన్నతాధికారులు, మెటా, యూట్యూబ్ వంటి ప్రముఖ సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పిల్లల్లో సృజనాత్మకత దెబ్బతినకుండా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 13 నుంచి 16 ఏళ్లలోపు పిల్లలకు వారి వయసుకు తగిన కంటెంట్‌ను మాత్రమే అందుబాటులో ఉంచేలా విధివిధానాలు రూపొందించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా మహిళల పట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల డిజిటల్ భద్రతకు సంబంధించి ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు లోకేశ్ సూచించారు. వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్‌తో అనుసంధానించిన 'ఏజ్ టోకెన్' విధానంపై దృష్టి సారించాలని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. పాఠశాలల్లో 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులకు, పీటీఎం సమావేశాల్లో తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పిస్తామని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులు... సున్నితమైన కంటెంట్‌ను పిల్లలకు దూరంగా ఉంచేందుకు తాము తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యాచరణకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'మావిగన్' అన్నాడు ఇంకా నయం 'వాటికన్' అనలేదు

**మొదటిపేజీ తరువాయి** – ఆయన మరోసారి స్పష్టం చేశారు. గురువారం బాపట్ల జిల్లా వేమూరులో జరిగిన ఓ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలే కాకుండా మొత్తం 49 పార్టీలు మద్దతిచ్చాయని, కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించిందని గుర్తుచేశారు. "గతంలో ఒక నాయకుడిని సైకో అనేవాళ్లం, ఇప్పుడు ఆ పార్టీ మొత్తమే సైకోగా మారింది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో అమరావతి మహిళలను, అసెంబ్లీలో తన భార్యను అవమానించిన వైసీపీ ఇప్పుడు మహిళల గౌరవం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని చంద్రబాబు విమర్శించారు. "ఒక సైకో ప్రవర్తనతో రౌడీ బ్యాచ్ పైశాచిక వాదనలు చేస్తోంది. మహిళలను వేధించారు. పత్రికపై దాడి చేశారు. వీటికి ఆ సైకో పార్టీ ఎలాంటి వివరణ ఇచ్చుకోలేని స్థితిలో ఉంది" అని అన్నారు. అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని, రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం కలిపిన ప్రాంతమే సీఆర్‌డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) అనే విషయం తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. "విధ్వంసం చేసే వ్యక్తులు స్వేచ్ఛగా తిరిగితే రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఎలా ఉంటుంది? అలాంటి వారిని అరెస్టు చేయడానికి నాకు నిమిషం పట్టదు, కానీ చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని హెచ్చరించారు. రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైందని, విధ్వంసకర శక్తులను ఐక్యంగా ఓడించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.c

# 2021 సీన్ మళ్లీ రిపీట్?- మమత ఓటమి ఖాయం: ప్రధాని మోదీ



**మొదటిపేజీ తరువాయి** – ఎన్నికలు సాధారణమైనవి కావు. ఈ ఎన్నికలు బంగాల్ వైభవాన్ని పునరుద్ధరించేవి. వికసిత్ బంగాల్‌కు పునాదులను బలోపేతం చేసేవి. ఆ దిశగా సాగేందుకు రాష్ట్ర ప్రజలు వేయాల్సిన మొట్టమొదటి అడుగు ఈ నిర్దాక్షిణ్య టీఎంసీ ప్రభుత్వానికి గద్దె దించడమే. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తుండగా, టీఎంసీ ప్రభుత్వం మాత్రం బంగాల్‌ను వెనక్కి లాగుతోంది. ఈసారి బంగాల్ ప్రజలు ఎటువంటి ప్రతికూల పరిస్థితులనైనా అధిగమించాలని సంకల్పించారు. ఈ ఉత్సాహంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది. బంగాల్ యువతకు టీఎంసీ ద్రోహం చేసింది. ఇక్కడ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లేవు. ఒకవేళ ఉన్నా వాటిని చొరబాటుదారులకు కట్టబెట్టారు. ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను టీఎంసీ మంత్రులే దోచుకుంటున్నారు" అని మోదీ తెలిపారు.

**టీఎంసీని అధికారం నుంచి గద్దె దించండి : ప్రజలకు మోదీ పిలుపు**

ఒకప్పుడు దేశం నలుమూలల నుంచి ప్రజలు ఉపాధి కోసం హల్దియాకు వచ్చేవారని, కానీ నేడు ఇదే ప్రాంతానికి చెందిన యువత అండమాన్‌కు, ఒడిశాకు వలస వెళ్తున్నారని ప్రధాని మోదీ తెలిపారు. ఉద్యోగాల వేటలో బంగాల్ వాసులు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్తున్నారని అన్నారు. టీఎంసీ ప్రభుత్వం హయాంలో నిజంగా వృద్ధి చెందిన ఏకైక విషయం ఏమిటంటే చొరబాట్లేనని ఎద్దేవా చేశారు. నకిలీ పత్రాల తయారీకి, పశువుల అక్రమ రవాణాకు టీఎంసీ ఒక వేదికగా మారిందని ఆరోపించారు. బంగాల్‌లో అధికారంలో ఉన్న మమతా బెనర్జీ ప్రభుత్వం దుష్పరిపాలన చేస్తోందని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీని అధికారం నుంచి గద్దె దించాలని పిలుపునిచ్చారు. "దేశం ప్రగతి పథంలో నడుస్తుండగా, టీఎంసీ 'నిర్మమ్ సర్కార్' (క్రూరమైన ప్రభుత్వం) బంగాల్‌ను వెనక్కి లాగుతోంది. బంగాల్‌ను విజయపథంలో చూడాలంటే టీఎంసీని అధికారం దించడం అత్యవసరం. ప్రైవేట్ రంగాన్ని నాశనం చేయడం, డబ్బు కోసం ప్రభుత్వ పదవులను దోచుకోవడం వంటి రెండు విధాలుగా టీఎంసీ బంగాల్ యువతను మోసం చేసింది. తన ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి టీఎంసీ మత ఆధారిత రిజర్వేషన్ విధానాన్ని అనుసరిస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరు కావడం బంగాల్‌లో మార్పునకు సూచిక. టీఎంసీ పతనానికి సంకేతం."

**––నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

డబుల్ ఇంజిన్ సర్కార్ బంగాల్‌ను మత్స్య పరిశ్రమ, సముద్ర ఆహార రంగాలలో స్వయం సమృద్ధిగా మారుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. మత్స్య పరిశ్రమ కోసం బీజేపీ ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అలాగే మత్స్యకారుల సంక్షేమం కోసం రికార్డు స్థాయిలో బడ్జెట్‌లో కేటాయింపులు చేసిందన్నారు. అంతేకాకుండా, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఎక్కడైతే ఎన్‌డీఏ అధికారంలో ఉంటుందో అక్కడ చేపల ఉత్పత్తిలో వేగవంతమైన వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**అనే పదం పట్ల టీఎంసీకి ఎందుకంత ద్వేషం'**

"ప్రధానిని వ్యతిరేకించడం వల్ల రాష్ట్రానికి ప్రయోజనం చేకూరదు. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరూ ఏకతాటిపై పనిచేసినప్పుడే లాభపడుతుంది. అందుకే బంగాల్‌కు డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరం. టీఎంసీకి 'పీఎం' అనే పదం పట్ల ఎందుకంత తీవ్రమైన ద్వేషం. ఆ పదంతో ముడిపడి ఉన్న ప్రతి పథకం పేరును వారు మార్చేశారు. లేదంటే ఆ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడానికే నిరాకరించారు. 'పీఎం ఆవాస్ యోజన'అనేది పేదలకు ఇళ్ల మంజూరు కోసం రూపొందించిన పథకం అయినప్పటికీ వారు దాని పేరును మార్చేశారు. అదే విధంగా ఆయుష్మాన్ భారత్ (పీఎం జన ఆరోగ్య యోజన) అనే పథకంలో కూడా పీఎం ఉందనే ఏకైక కారణంతో టీఎంసీ సర్కార్ ఆ పథకాన్ని బంగాల్‌లో అమలు చేయడానికి అనుమతించడం లేదు. పీఎం అనేది ప్రజలు ఇచ్చిన పదం. ఇది నేను పుట్టుకతోనే నా వెంట తెచ్చుకున్నది కాదు. దీనివల్ల నష్టపోతున్నది బంగాల్‌లోని పేద ప్రజలు, వృద్ధులు" అని మోదీ పేర్కొన్నారు. బెంగాల్‌లో బీజేపీ అద్భుత విజయం సాధిస్తుంది ఐదేళ్ల క్రితం నాటి నందిగ్రామ్ ఫలితమే ఇప్పుడు బెంగాల్ అంతటా వస్తుందన్న మోదీ బెంగాల్ అభివృద్ధికి, చరిత్ర తిరగరాయడానికి ఉపయోగపడే ఎన్నికలు అన్న ప్రధాని బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని వ్యాఖ్యలు బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, బీజేపీ అద్భుత విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. హల్దియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల క్రితం నందిగ్రామ్‌లో మమతా బెనర్జీ ఓడిపోయారని గుర్తు చేశారు. ఈసారి రాష్ట్రమంతా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఇప్పుడు భవానీపూర్‌లో (మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు) కూడా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఈ ఎన్నికలు బెంగాల్ అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఉపయోగపడే ఎన్నికలు అన్నారు. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోందని విమర్శించారు. ప్రైవేటు రంగాల్లో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని మోదీ పేర్కొన్నారు. బెంగాల్ యువతను తృణమూల్ కాంగ్రెస్ ఎంతో మోసం చేసిందని, ఆ పాపాలు ఊరికే పోవని హెచ్చరించారు. బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రాగానే కేంద్ర పథకాలు ఇక్కడ అమల్లోకి వస్తాయని హామీ ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ హయాంలో జరిగిన అన్యాయాలు, కుంభకోణాలపై విచారణ జరిపి, కారకులైన వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. శరణార్థులకు ఆశ్రయమిస్తామని, కానీ చొరబాటుదారులను తరిమికొడతామని స్పష్టం చేశారు.

డైలీ న్యూస్ పేపర్ హంస కలం

శనివారం 11-04-2026

## నవతెలంగాణ దినపత్రిక హైదరాబాద్ రీజియన్ విలేకరుల వర్క్ షాప్ , శిక్షణ తరగతులు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** 2026-27 కూకట్ పల్లి , వివేకానందనగర్ లోని,ఏ ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించడం జరిగింది ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరయ్యారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రిలింగ దేశమైన తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ అనే పదానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని ,అది అను దినం జన స్వరమై కార్మిక ,కర్షకుల పక్షాన నిలబడి ప్రజలకు అండగా నిలబడుతున్న నవ తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ప్రజా శక్తి నుండి నవతెలంగాణ గా అవతరించి ప్రజల పక్షాన నిలబడుతుందనడంలో సందేహం లేదని అన్నారు, ప్రజా స్వామ్యాన్ని బ్రతికించడంలో కీలక పాత్ర నాలుగో స్థంభం అయిన జర్నలిస్టులది మాత్రమే అని,ప్రజా స్వామ్యంలో జర్నలిస్టులకు ప్రత్యేక స్థానం ఉందని ,మీరు రాసే ఒక్కో అక్షరం లక్షల మెదళ్ళను కదిలిస్తుందని, ఉన్నది ఉన్నట్టుగా తప్పు తప్పు గా ఉన్నది ఉన్నట్టుగా రాసే పత్రిక నవ తెలంగాణ అని, ఏ ప్రభుత్వం తప్పు చేసినా అది తప్పు అని రాయడమే జర్నలిజం అని అన్నారు ఎర్రబెల్లి సతీష్ రావు.ఈ కార్యక్రమంలో నవతెలంగాణ హైదరాబాద్ రీజియన్ సిజిఎం ప్రభాకర్, జి ఎం లింగా రెడ్డి, మేనేజర్ లు భరత్, ఉపేందర్, డెస్క్ ఇంచార్జి శివ కిరణ్, స్థానిక కూకట్ పల్లి విలేకర్లు వడ్ల భాస్కరా చారి,శ్రీనివాస్ యాదవ్ నవతెలంగాణ రీజినల్ విలేకరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ మయూరి నగర్ బస్ డిపో నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** కార్యక్రమంలో మరియు వేసవిని దృష్టిలో పెట్టుకుని "ప్రజల దాహం తీర్చేందుకు ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ,పీజేఆర్ నగర్ మరియు ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి ప్రారంభించారు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ..

## హెల్మెట్ మరియు హెల్మెట్ స్ట్రాప్ పెట్టుకోకుండా వాహనాలు నడుపుతున్న వారిపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దృష్టి

కమీషనర్ ఆఫ్ పోలీస్,




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** సైబరాబాద్ ఐతీ. వీ. రమేష్, ఐపీఎస్., ఆదేశాల మేరకు తేదీ 09.04.2026 నుండి 10.04.2026 రెండు రోజులు ట్రాఫిక్ సిబ్బంది తో హెల్మెట్ మరియు హెల్మెట్ స్ట్రాప్ పెట్టుకోకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారుల పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది మరియు ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రంజన్ రతన్ కుమార్ మరియు ట్రాఫిక్ ాూఎంఎశ్రీ. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, హనుమంత రావు పాల్గొనడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విధించిన చలానాలు హెల్మెట్ పెట్టుకోకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులపైన 3072 చలానాలు విధించడం జరిగింది. హెల్మెట్ స్ట్రాప్ పెట్టుకోకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులపైన 173 చలానాలు విధించడం జరిగింది. హెల్మెట్ మరియు హెల్మెట్ స్ట్రాప్ పెట్టుకోకుండా వాహనాలు నడపడం వలన జరిగే ప్రమాదాలను వారికి వివరించడం జరిగింది. అందరు తప్పకుండా హెల్మెట్ మరియు హెల్మెట్ స్ట్రాప్ పెట్టుకొని వాహనాలు నడుపుతూ సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోగలరని తెలియజేయడమైనది. అలాగే హెల్మెట్ మరియు హెల్మెట్ స్ట్రాప్ పెట్టుకొని నడుపుతున్న వాహనదారులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయడమైనది. రంజన్ రతన్ కుమార్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ అడ్మిన్, సైబరాబాద్

## విద్యార్థులకు నిర్వహిస్తూన్న వార్షిక పరీక్షల పరిశీలన ఎన్.శంకర్




మండల విద్యాధికారి సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు సూరారం మరియు ఎల్లారం పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షలు ఎస్.ఏ-2 ను శుక్రవారం నాడు పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.రాష్ట్ర ఉన్నత విద్యాశాఖా ఆదేశం ప్రకారం వార్షిక పరీక్షలను షెడ్యూల్ ను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.హెచ్.ఎం మరియు టీచర్స్ 1నుండి 7వ తరగతి విద్యార్థుల పరీక్షా సమయం ఉదయం 9గంటల నుండి 11:30 నిమిషాల వరకు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పరీక్ష సమయం పాటించకుండా విద్యార్థులకు త్వరగా పరీక్షలు నిర్వహించారని గమనించడం జరిగిందని, ఈ విధంగా చేయరాదని,విద్యార్థులు కూడా పరీక్షల నియమాలను పాటించేలా చూడాలని తెలిపారు,పరీక్ష పూర్తి అయిన వెంటనే, తర్వాత వ్రాసే విషయాన్ని(సబ్జెక్ట్) చదివించాలని హెచ్.ఎం మరియు టీచర్స్ కు సూచించడం జరిగిందని, మండలంలో గల ప్రతి పాఠశాలలో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా, సమయపాలన పాటించాలని తెలిపారు, విద్యార్థులను 12:30 నిమిషాల ముందే పాఠశాల నుండి విద్యార్థులను పంపకూడదని, విద్యార్థులు తరపున తల్లిదండ్రులు వచ్చి హెచ్.ఎం అనుమతి తీసుకున్న తర్వాతనే పాఠశాల నుండి పంపించాలని తెలిపారు. మధ్యాహ్నం 12:30 కు మధ్యాహ్న భోజనం పెట్టాలని,ఇదే విధంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో వార్షిక పరీక్షలు సజావుగాకొనసాగుతున్నాయని, కొన్ని పాఠశాలలో సమయ సారిణి పాటించడం లేదని, కచ్చితంగా పరీక్షల నియమాలను అమలు చేయాలని, లేని యెడల శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్.ఎం మరియు టీచర్స్ కు తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివశంకర్, బస్వరాజు, టీచర్స్, ఎంఆర్సి స్టాఫ్ అక్బర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కాలభైరవునికి కూష్మాండ దీపారాధన



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** సదాశివపేట మండలంలోని అరుర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ కాలభైరవ స్వామి కి అత్యంత ప్రతికరమైన రోజు కలాష్టమి సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించిన భక్తులు, కాలభైరవ స్వామి ఆలయ పూజారి మడుపతి సంతోష్ స్వామి ఉదయాన్నే స్వామివారికిపంచామృతాలతో అభిషేకం నిర్వహించి,ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులు ఈరోజు కలాష్టమి సందర్భంగా శ్రీ కాలభైరవస్వామి,మహాలక్ష్మి ,కుబేర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆలయంలో కుష్మాండ దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి మడుపతి సంతోష్ స్వామి మాట్లాడుతూ ఈరోజు విశేషంగా ఆ కాలభైరవ స్వామిని దర్శించుకుని స్వామి ముందు దీపారాధన చేయడం వల్ల సకలపాపాలు తొలిగి ఆయురారోగ్యలు, భోగభాగ్యాలు, నర దిష్టితొలగి,ఆయురారోగ్యాలతో ఉంటారని అపారమైన నమ్మకం అని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల కాకుండా దూర ప్రాంతాల నుండి సైతం భారీగా భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా సూచనలు

### జిల్లా ఎస్పీ పరి తోష్ పంకాజ్




సంగారెడ్డి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమాలు ఏప్రిల్ 13 నుండి 18 వరకు 6 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించడంజరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్, యువకులతో గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా గ్రామాలలో ఉన్న రోడ్డు భద్రత సమస్యలను గుర్తించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాలను పాటించాలని, జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను ఎల్ఇడి స్క్రీన్లు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు చూపిస్తూ అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో గోడలపై వాల్ పెయింటింగ్‌లు వేయిస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, పోలీసుకళా బృందాల ద్వారా చిన్న చిన్న నాటిక రూపంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచాని అన్నారు. ముఖ్యంగా పోలీసులుగా మనమే ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని పోలీసు అధికారులు, సిబ్బందిపై కూడా ట్రాఫిక్ చలానాలు విధించాలని అధికారులకు ఆదేశించారు. వివిధ ఆటో, లారీ, బస్ డ్రైవర్ యూనియన్‌లతో సమావేశాలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలు మరియు తరచూ ఎదురవుతున్న సమస్యలపై చర్చించాలని సూచించారు. పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్, లౌడ్‌స్పీకర్లు, సోషల్ మీడియా ద్వారా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు."అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు, విద్యార్థులు, డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో మెరిసిన సైబరాబాద్ పోలీసులు

### విజేతల ను అభినందించిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** నాగ్‌పూర్‌లో జరిగిన 69వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ (ూాఖూణవీ)లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అధికారులు అసాధారణ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం వరుసగా మూడోసారి 'చార్మినార్ ట్రోఫీ'ని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించింది. రాష్ట్రానికి వచ్చిన మొత్తం 12 పతకాల్లో, సగం అంటే 6 పతకాలను (3 గోల్డ్, 1 సిల్వర్, 2 బ్రాంజ్) ఒక్క సైబరాబాద్ పోలీసులే సాధించడం విశేషం. ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, సైబరాబాద్ కమిషనరేట్ ఆడిటోరియంలో విజేతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సైబరాబాద్ యూనిట్‌లో ఇంతటి నిష్ణాతులైన అధికారులు ఉండటం గర్వకారణమని కొనియాడారు. నిరంతరం బందోబస్తులు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి విధుల్లో నిమగ్నమై ఉండి కూడా, సమయాన్ని కేటాయించి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం వారి సంకల్పానికి నిదర్శనమని అన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచేందుకు కమిషనరేట్ తరపున ప్రత్యేక శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నామని, అధికారుల కమిట్మెంట్ చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందని సీపీ ప్రశంసించారు. గోల్డ్ మెడల్ సాధించిన వారికి మూడు ఇంక్రిమెంట్లు, సిల్వర్ మెడల్ విజేతలకు రెండు ఇంక్రిమెంట్లు మరియు బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి ఒక ఇంక్రిమెంట్ అందజేస్తామని తెలిపారు. ఈ రివార్డులు అధికారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించడానికి దోహదపడతాయని ఆయన ఆకాంక్షించారు. అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సిబ్బంది విశిష్ట ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో పతకాలు సాధించారు. పి. జయప్రకాశ్ గౌడ్ (ఎస్ఐపీ) మెడికో-లీగల్ ఓరల్ విభాగంలో రజత పతకం, కె. రాధిక యాదవ్ (ఎస్ఐపీ) అదే విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఎం.వి.ఎస్.ఎన్. రెడ్డి (ఏఆర్ఎస్ఐ) కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో స్వర్ణ పతకం, ఎం. దేవేంద్ర ప్రసాద్ (ఏఆర్‌హెచ్‌సీ) వీడియోగ్రఫీలో స్వర్ణ పతకం, ఆర్. దివాకర్ రెడ్డి (ఏఆర్‌పీసీ) యాంటీ సాబోటాజ్ చెక్--వాహనాల తనిఖీ విభాగంలో స్వర్ణ పతకం అందుకున్నారు. టీ. సురేష్ (ఏఆర్‌పీసీ) కూడా వీడియోగ్రఫీ విభాగంలో పతకం గెలుచుకున్నారు. మొత్తం తెలంగాణకు వచ్చిన 12 పతకాలలో 6 పతకాలను సైబరాబాద్ పోలీసులు సాధించడం విశేషం. అదనంగా, జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఆర్. ప్రేమ్ సాగర్ (ఎస్ఐపీ) 'సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్' విభాగంలో ఓవరాల్ రన్నర్స్ ట్రోఫీని కైవసం చేసుకోవడం మరో గర్వకారణంగా నిలిచింది. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ట్రాఫిక్ డీసీపీ -1 - రంజన్ రతన్ కుమార్ మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ పెంపు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన

### 50.7% నుండి 52.8 శాతానికి చేరిన కరువు భత్యం.

### సంస్థపై నెలకు రూ. 2.82 కోట్ల అదనపు భారం.

### కార్మికుల సంక్షేమమే ధ్యేయం మంత్రి పొన్నం ప్రభాకర్ , ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి వెల్లడి




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ు+ూ=ుజ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యాన్ని ప్రకటించింది. ఈ ఏడాదిలో సంస్థ ఉద్యోగులకు జనవరిలో ఇవ్వాల్సిన డీఏను (ణూ) అందజేస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. శుక్రవారం సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమార 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది.

**పెరిగిన డీఏ లెక్కలివే...**

ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగులకు 50.7 శాతం డీఏ అందుతుండగా, తాజాగా 2.1 శాతాన్ని పెంచారు. దీనితో మొత్తం డీఏ 52.8 శాతానికి చేరింది. ఈ పెంపు జనవరి 1, 2026 నుండి అమల్లోకి వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. గత మూడు నెలలకు (జనవరి, ఫిబ్రవరి, మార్చి) సంబంధించిన బకాయిలను ఏప్రిల్ నెల జీతంతో పాటు ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ పెంపు వల్ల సంస్థపై ప్రతి నెలా రూ. 2.82 కోట్ల మేర ఆర్థిక భారం పడనుంది.

**ఆర్టీసీ సిబ్బందికి డీఏలన్నీ చెల్లింపులు**

గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న డీఏలను ఈ ప్రభుత్వం వరుసగా విడుదల చేస్తూ వస్తోంది. 2024 మే నెలలో ౹ూా-2017 అమలు చేసిన తర్వాత, తాజాగా ఈ 2.1 శాతం డీఏను కూడా మంజూరు చేయడంతో, ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలన్నీ పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. గత ఏడాది జూలై 2025లో కూడా ప్రభుత్వం 2.1 శాతం డీఏను పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**కార్మికుల సంక్షేమమే ధ్యేయం : మంత్రి పొన్నం ప్రభాకర్**

ప్రజా పాలన ప్రభుత్వం మొదటి నుండి ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డీఏ పెంపుతో పాటు అంతకుముందు పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాక త్రిసభ్య కమిటీ ద్వారా దీర్ఘకాలంగా విధులకు దూరమైన వారిని తిరిగి తీసుకోవడం, కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ఆర్టీసీ ఆసుపత్రిని ఆధునీకరించడం జరిగిందన్నారు. సంస్థలో ఖాళీలను భర్తీ చేసేందుకు కూడా నియామకాల చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

సంస్థ ఉద్యోగులకు డీఏను చెల్లించాలని మంత్రి ఆదేశించడం పట్ల టీజీఎస్‌ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ వై. నాగిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ఈ డీఏ పెంపు ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగలదని ఎండీ నాగిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈడీ లు శ్రీ. సిహెచ్.వెంకన్న, . ఖుస్రో షా ఖాన్,. రాజశేఖర్, .సాల్మన్, ఎఫ్ఏ శ్రీమతి విజయపుష్ప, సిటీఎం ఏం ఽ సి .శ్రీధర్, సిపిఎం శ్రీమతి ఉషాదేవి, సీసీఈ శ్రీమతి కవిత తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపలి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ సమీక్ష

### అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశాలు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ ఈరోజు అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యమైన నిర్ణయాలు

**ఇంజనీరింగ్ విభాగం:** 50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజుల ప్రణాళికలోగా పూర్తి చేయాలి. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాలి. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలి. పార్కులు ఽ క్రీడలు: అమీన్‌పూర్ పార్కు పనుల ఆవశ్యకతను తనిఖీ చేయాలి. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలి. టౌన్ ప్లానింగ్: పటాన్‌చెరు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ఖాజాగూడలోని ఎం జె ఆర్ బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జె ఎన్ టి యు అధికారులకు లేఖ రాయాలని ఆదేశించారు.

**జంక్షన్ల అభివృద్ధి:** ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమవారంలోగా సిద్ధం చేయాలి.

ట్రాఫిక్ నీటి నిల్వ సమస్యలు: ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలి. సాధ్యం కాని చోట తాత్కాలిక చర్యలు చేపట్టాలి. ఫిర్యాదుల పరిష్కారం (+తీఅవఝుఅఎవం): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్షించనున్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ం మరియ ూజు అని విభాగాల అధికారులు హాజరయ్యారు.

# ఈ డ్రింక్స్ తాగితే లివర్ కు మస్తు రిలీఫ్ వస్తుంది..! సూపర్ గా పని చేస్తుంది..!



లివర్ శరీరంలో హానికర పదార్థాలను బయటకు పంపే ప్రధాన అవయవం. అయితే అది బాగా పనిచేయాలంటే కొన్ని సహజమైన డ్రింక్ లను రోజూ తీసుకోవడం అవసరం. ఇవి కాలేయాన్ని శుభ్రపరిచి ఆరోగ్యంగా ఉంచే విధంగా సహాయపడతాయి. ఇప్పుడు అలాంటి ఉత్తమమైన డ్రింక్ ల గురించి తెలుసుకుందాం. మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో లివర్ ఒకటి. ఇది శరీరంలో ఉన్న హానికరమైన విష పదార్థాలను బయటకు పంపించే క్రమంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే జీవనశైలి, ఆహారం, కాలుష్యం వల్ల లివర్ సరిగా పనిచేయకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అలాంటప్పుడు ఈ సహజ డ్రింక్ లను కొన్ని రోజులు ఉపయోగించి కాలేయాన్ని శుభ్రపరచుకోవచ్చు.ప్రతి ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం కలిపి తాగండి. ఇది కాలేయాన్ని శుభ్రపరిచే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కేవలం మూడు రోజుల్లోనే మీరు తేలికపాటు అనుభూతి పొందుతారు. రోజూ తాజా బీట్రూట్ రసం తాగటం వల్ల లివర్ ఆరోగ్యంగా మారుతుంది. ఇందులో ఉన్న బెటలైన్స్ అనే రసాయనాలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ కాలేయ కణాలను నయం చేస్తాయి. కొత్త కణాల ఏర్పాటుకు తోడ్పడతాయి. గోరువెచ్చని నీటిలో అర టీ స్పూన్ అల్లం రసం, ఒక స్పూన్ తేనె కలిపి తాగితే.. ఇది శరీరంలోని జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. అలాగే కాలేయంపై ఉన్న ఒత్తిడిని తగ్గించి దాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజుకి రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగడం ద్వారా లివర్ లో ఉన్న కొవ్వును తగ్గించవచ్చు. దీనిలోని కాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. గోరువెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు పొడి, చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి తాగండి. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం కాలేయాన్ని శుభ్రపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 లేదా 2 టేబుల్ స్పూన్లు యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి ఉదయం తాగడం వల్ల బైల్ ఉత్పత్తి పెరిగి లివర్ డిటాక్స్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. క్యారెట్, బీట్రూట్, ఆకుకూరల మిశ్రమంతో చేసిన వెజిటబుల్ జ్యూస్ నిత్యం తాగడం వల్ల కాలేయానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇవి శరీరానికి డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. డాండెలియన్ రూట్.. ఈ చెట్టు వేరు నుంచి తయారయ్యే టీ బైల్ స్రవణాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయంలోని విషపదార్థాలను తొలగించడంలో కీలకంగా పని చేస్తుంది. రోజుకి 2-3 కప్పులు తాగవచ్చు. క్రాన్బెర్రీలలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు కాలేయాన్ని రిపేర్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒక గ్లాసులో 75 శాతం నీరు, 25 శాతం క్రాన్బెర్రీ రసం కలిపి తాగడం ఉత్తమం. మిల్క్ థిస్టిల్ అనే మూలిక టీ రూపంలో తీసుకుంటే కాలేయ కణాలను రక్షించడమే కాకుండా.. అవి తిరిగి పునరుత్పత్తి కావడాన్ని ప్రోత్సహిస్తుంది. రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తాగవచ్చు.ఈ డ్రింక్ లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే ఏవైనా తీవ్రమైన లివర్ సమస్యలు ఉంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.

# కేవలం 20 నిమిషాలు.. దమ్ము కొట్టకుంటే మీ ఒంట్లో ఏం జరుగుతుందో తెలుసా?



నేటి యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు..ఆరోగ్యాన్ని గుల్ల చేసే కారకాల్లో పొగాకు ముందు వరుసలో ఉంటుంది. దీని వినియోగం మొత్తం ఆరోగ్యానికి హానికరం అని మనందరికీ తెలిసినప్పటికీ.. జీవనశైలిలో వీటి వినియోగాన్ని దూరం చేయడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు పొగాకు వాడకం వల్లే సంభవిస్తున్నాయి. నిజానికి, ధూమపానం మానేయాలని నిర్ణయించుకున్న క్షణమే శరీరం నిమిషాల్లోనే నయం కావడం ప్రారంభిస్తుంది. మళ్లీ జీవితంలో పొగాకు ముట్టుకోకుండే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. 20 నిమిషాలు, 12 గంటలు, 9 నెలలు, 10 సంవత్సరాలు, 20 సంవత్సరాల తర్వాత.. ఇలా ఏ స్థాయిలో ధూమపానం మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో కూడా నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలో కలిగించే మార్పులు భవిష్యత్తులో ధూమపానం మానేయడానికి మనల్ని ప్రోత్సహిస్తాయి. ధూమపానం మానేసిన 20 నిమిషాల్లోనే, హృదయ స్పందన రేటు, రక్తపోటు ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడం ప్రారంభమవుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటం ప్రారంభమవుతుంది. సిగరెట్ పొగలో కనిపించే కార్బన్ మోనాక్సైడ్ అనే హానికరమైన వాయువు, ధూమపానం మానేసిన 12 గంటల తర్వాత రక్తప్రవాహంలోకి వెళ్లడం ప్రారంభిస్తుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయి సాధారణ స్థితికి వస్తుంది. గుండె, ఊపిరితిత్తులపై భారాన్ని తగ్గిస్తుంది. అదే ధూమపానం మానేస్తే.. 24 గంటల తర్వాత గుండెపోటు ప్రమాదం తగ్గడం ప్రారంభమవుతుంది. పొగాకు ద్వారా ప్రవేశించే విష పదార్థాలను శరీరం స్వయంగా శుభ్రపరుస్తుంది. ధూమపానం మానేసిన 48 గంటల తర్వాత నరాల చివరలు పునరుత్పత్తి చెందడం ప్రారంభిస్తాయి. దీని వలన రుచి, వాసన తెలిపే ఇంద్రియాలు మెరుగుపడతాయి. ఈ సమయానికి నికోటిన్ అంతా శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుంది. ధూమపానం మానేసిన 1 నుంచి 3 నెలల తర్వాత ఊపిరితిత్తుల పనితీరు గణనీయంగా మెరుగుపడటం ప్రారంభమవుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. శారీరక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ స్థిరీకరించబడుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. ఊపిరితిత్తులలో సిలియా అని పిలువబడే చిన్న వెంట్రుకల లాంటి నిర్మాణాలు ఉంటాయి. ఇవి ధూమపానం మానేసిన 9 నెలల తర్వాత తిరిగి పెరగడం, సరిగ్గా పనిచేయడం ప్రారంభిస్తాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. తద్వారా దగ్గు, శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. ధూమపానం మానేసిన ఏడాది తర్వాత, ధూమపానం చేసేవారితో పోలిస్తే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం సగానికి తగ్గుతుంది. గుండె, రక్త నాళాలు, ఊపిరితిత్తులు తమను తాము మరమ్మతు చేసుకుంటూనే ఉంటాయి. 5 ఏళ్ల తర్వాత పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం క్యాన్సర్ల ప్రమాదాలు కూడా బాగా తగ్గుతాయి. ధూమపానం మానేసిన పదేళ్ల తర్వాత ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో చనిపోయే ప్రమాదం సగానికి సగం తగ్గుతుంది. స్వరపేటిక, క్లోమ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ధూమపానం మానేసిన 15 నుంచి 20 సంవత్సరాల తర్వాత కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం సాధారణ స్థితికి చేరుతుంది. స్ట్రోక్, అనేక రకాల క్యాన్సర్ల దీర్ఘకాలిక ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి.

# తప్పిపోయిన 4 ఏళ్ల చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన పటాన్‌చెరు పోలీసులు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఒక చిన్నారిని పోలీసులు అత్యంత వేగంగా స్పందించి గంటల వ్యవధిలోనే తల్లి ఒడికి చేర్చారు శుక్రవారం రోజు ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో, పటాన్‌చెరు బస్టాండ్ ఆవరణలో 4 సంవత్సరాల వయసున్న ఒక చిన్నారి తన తల్లిదండ్రులు లేక ఒంటరిగా తిరుగుతూ ఏడుస్తుండటాన్ని గమనించిన స్థానికులు, వెంటనే ఆ పాపను పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పాప వివరాలను సేకరించే క్రమంలో పటాన్‌చెరు పిఎస్ కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ మరియు ఐటీ కోర్ కానిస్టేబుల్ రవిలు చాకచక్యంగా వ్యవహరించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆరా తీయగా, ఆ చిన్నారి కజిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తున్నట్లు సమాచారం లభించింది. ఈ ఆధారంతో వెంటనే పాప తల్లిదండ్రులను గుర్తించి వారికి సమాచారం అందించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పాప తల్లి అనితకు, చిన్నారిని పోలీసులు క్షేమంగా అప్పగించారు. సకాలంలో స్పందించి చిన్నారి ఆచూకీ కనుగొన్న కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ మరియు ఐటీ కోర్ కానిస్టేబుల్ రవిలను పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వినాయక రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించి, వారి పనితీరును మెచ్చుకున్నారు. తమ బిడ్డను క్షేమంగా అప్పగించినందుకు పాప తల్లిదండ్రులు పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్‌తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటీ లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటీ లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.

**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

# ప్రజలకు చేరువగా పోలీసింగ్: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 10-26:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో శుక్రవారం నేర నియంత్రణపై సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని పోలీసు ఉన్నతాధికారులు, అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో ప్రస్తుత నేరాల పరిస్థితిని సమీక్షించిన సీపీ, నేరాల నివారణకు తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, ఫుట్ పెట్రోలింగ్ నిరంతరం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, వారి సమస్యల పరిష్కారానికి 'ఎఫ్ఐఆర్ ఎట్ హోమ్' విధానంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. ముఖ్యంగా రాబోయే బక్రీద్ వంటి పండుగల సమయాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ, నేరాల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, పాఠశాలలు, బహిరంగ ప్రదేశాలలో వీటిని విస్తృతంగా ఏర్పాటు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సెల్ ఫోన్ దొంగతనాలకు సంబంధించి 'జజు×=' పోర్టల్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని, తద్వారా పోగొట్టుకున్న ఫోన్లను త్వరగా రికవరీ చేస్తున్నామన్నారు . ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్ తన పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిస్థితులపై పూర్తి పట్టు సాధించాలని, ఇతర రాష్ట్రాల పోలీస్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ నేర నియంత్రణ లో కలిసి పనిచేయాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన కమిషనర్, ప్రజలు డిజిటల్ మోసాల బారిన పడకుండా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, అతివేగం మరియు బైక్ రేసింగ్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే పబ్‌లపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేయాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని సీపీ ఆదేశించారు. ముఖ్యంగా మిస్సింగ్, కిడ్నాప్ కేసులలో త్వరగా ట్రేస్ అవుట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయాలన్నారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అవసరమైతే పీడీ (ూణ) యాక్ట్ ప్రయోగించాలని స్పష్టం చేశారు. ఎన్.డి.పి.ఎస్ (చీణూ) కేసుల్లో డ్రగ్స్ రవాణా చేసే వారి పట్ల రాజీలేని వైఖరి అవలంబించాలని పేర్కొన్నారు. స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, దర్యాప్తులో వేగం పెంచి సకాలంలో ఛార్జ్ షీట్లు దాఖలు చేసేలా న్యాయాధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎస్ఓటీ, సీసీఎస్ (జజూ) బృందాల పనితీరును సమీక్షించి, ఆస్తి సంబంధిత నేరాల రికవరీలో పురోగతి ఉండాలని ఆకాంక్షించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే, ప్రతిరోజూ ఉదయం రోల్ కాల్ సమయంలో ఉన్నతాధికారులు సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ వారిలో నైతిక స్థైర్యాన్ని నింపాలని సీపీ సూచించారు. అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ మాట్లాడుతూ.. అధికారులు సీనియర్‌ల సూచనలు తీసుకుని పరస్పరం సహకరించుకుంటూ నేర నియంత్రణలో సమర్థంగా పని చేయాలని చెప్పారు. ఆల్ ఇండియా డ్యూటీ మీట్‌లో మెడల్స్ గెలిచిన వారికి సత్కారం చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని, నిర్మాణ ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి మాట్లాడుతూ .. సైబర్ నేరాల పట్ల బాధితులు తక్షణమే స్పందించాలని, మొబైల్ ఫోన్ పోయినప్పుడు వెంటనే ఫిర్యాదు నమోదు చేసి బ్యాంక్ అధికారులకు సమాచారం అందించాలని క్రైమ్స్ డిసిపి సూచించారు. ముఖ్యంగా యూపీఐ (ఖూ×) ట్రాన్సాక్షన్స్ నిలిపివేయడం ద్వారా తదుపరి ఆర్థిక నష్టాన్ని అరికట్టవచ్చని, ఈ ప్రక్రియలో పోలీసులు బాధితులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆదేశించారు. సాంకేతికతను ఆసరాగా చేసుకుని సాగుతున్న నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని, ఫిర్యాదు అందిన వెంటనే బ్యాంక్ డేటాను విశ్లేషించి నిందితులను పట్టుకునేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్లలో ఫైల్స్ ను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని డిసిపి పేర్కొన్నారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు (ూఖ్రఅంశీఅవం ఎవప్త్రఅఎశ్రీవం) మరియు ఇతర ఆస్తులకు సంబంధించి పత్రాలతో కూడిన ప్రత్యేక రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. వాహనాలను హ్యాండ్ ఓవర్ లేదా టేక్ ఓవర్ చేసే సమయంలో బాధ్యుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, స్టేషన్ ఆవరణలో ఉన్న వస్తువులకు పటిష్టమైన భద్రత కల్పించాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో పారదర్శకత పాటించడం ద్వారానే విభాగం పనితీరు మెరుగుపడుతుందని ఆయన స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటి రెడ్డి మాట్లాడుతూ.. నేర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పెంచడంపై దృష్టి సారించాలని, నిందితుల వేలిముద్రలు (ఖీఱఅస్త్రవతీజూతీఱఅం) మరియు పాదముద్రల (ఖీశీశ్‌జూతీఱఅం) ఆధారంగా కేసులను ఛేదించేలా ప్రతి పోలీస్ స్టేషన్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో లభించే సాంకేతిక ఆధారాలను విశ్లేషించడం ద్వారా నిందితులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దేవాలయాలు, మసీదులు వంటి సున్నితమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటును విధిగా చేపట్టాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు ఈ కెమెరా ఫుటేజీలు నేరస్తులను పట్టుకోవడానికి మరియు కేసుల సత్వర పరిష్కారానికి కీలక సాక్ష్యాలుగా మారుతాయని ఆయన స్పష్టం చేశారు. మతపరమైన పండుగల సందర్భంగా సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో ఎటువంటి తప్పుడు సమాచారం (=బఎశీతీం) వ్యాప్తి చెందకుండా గట్టి నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చూడాలని సూచించారు. ప్రజలు మరియు మత పెద్దలతో సమన్వయం చేసుకుంటూ, సున్నితమైన ప్రాంతాల్లో నిరంతరం పహారా నిర్వహించి పండుగలను ప్రశాంతంగా జరుపుకునేలా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. శేరిలింగంపల్లి డీసీపీ సీ.హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. మతపరమైన పండగల సందర్భంగా పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కమ్యూనల్ సమస్యలకు దారితీసే సున్నితమైన అంశాలపై కఠినంగా, జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు అవసరమైన చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. అలాగే ఈ సందర్భం గా ఎదురయ్యే సమస్యల పరిష్కారంలో వెటర్నరీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని, వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉంటేనే సమర్థవంతమైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా ఆయన స్పష్టం చేశారు. కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ.. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా హాస్టల్ యజమానులు మరియు హోటల్ మేనేజ్‌మెంట్‌లతో నిరంతరం సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పెరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాహనాల పార్కింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దొంగతనాలను ఎలా నివారించవచ్చో ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా, ట్రాఫిక్ అంతరాయానికి కారణమవుతున్న అన్-ఆథరైజ్డ్ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడమే కాకుండా, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరించాలని చూసించారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 14 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి పొందుతుండగా, హైదరాబాద్ ఆర్థికాభివృద్ధిలో భాగంగా నార్సింగి డివిజన్ పరిధిలోనే సుమారు 50 వేల మంది వలస కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్మికుల భద్రత మరియు సంక్షేమం పట్ల యజమానులు, కన్స్ట్రక్షన్ కంపెనీలు పూర్తి బాధ్యత వహించే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇటీవల లేబర్ క్యాంపుల్లో నమోదవుతున్న నేరాలు, ప్రమాదాలు మరియు అసాంఘిక కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకుని, సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. లేబర్ క్యాంపుల్లో పటిష్టమైన నిఘా, తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు మరియు విద్యుత్ దీపాల సదుపాయం కల్పించే విధం గా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పథకాలను ప్రతి కార్మికుడికి అందేలా చూడటం యజమానుల ప్రాథమిక విధి అని ఏసీపీ పేర్కొన్నారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (దీ.ూ.జ.ఔ) ద్వారా నెలకు కేవలం ఒక రూపాయి చెల్లింపుతో ప్రమాదవశాత్తు మరణిస్తే ?10 లక్షల భీమా, సహజ మరణానికి ?2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. వీటితో పాటు వివాహ కానుక, ప్రసూతి సహాయం వంటి పథకాలను కార్మికులు పొందేలా ప్రతి ఒక్కరిని ఈఎస్ఐ (జుూ×), ఈపీఎఫ్ (జూఖీ) మరియు బిఓసిడబ్ల్యు (దీూజఔ)లో నమోదు చేయాలన్నారు. లేబర్ క్యాంపుల్లో కనీస మౌలిక సదుపాయాలైన మంచినీరు, పారిశుద్ధ్యంతో పాటు పిల్లల సంరక్షణ కోసం 'బాలల సంరక్షణ కేంద్రాలను' తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై మరియు మత్తు పదార్థాలకు బానిసలయ్యే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని చూసించారు. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ట్రాఫిక్ డీసీపీ -1 - రంజన్ రతన్ కుమార్ మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

